నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 04 జూన్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఉత్కంఠకు మంగళం

-నేడే ఎన్నికల ఫలితాలు

**నెల్లూరు బ్యూరో ఛీఫ్, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )**

**సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరిగిన మే 13వ తేది నుంచి అభ్యర్థులలో, ప్రజలలో ఉన్న ఉత్కంఠ కు మంగళం పాడి అభ్యర్థుల భవిత్యం తెల్చే మంగళం రోజు నేటితో రానే వచ్చింది. లెక్కింపు తుది ఘట్టానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం రోజు కొందరికి శుభం పలికితే మరికొందరికి అశుభం కల్పించనుంది.**






**ప్రియదర్శిని లో లెక్కింపు.......**

నెల్లూరు లోని కనుపర్తిపాడు లో ఉన్న ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో నెల్లూరు స్థానం కు 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఓట్ల లెక్కింపు జరిగేలా అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. 8అసెంబ్లీ నియోజకవర్గాలలో 115మంది అభ్యర్థులు, నెల్లూరు పార్లమెంట్ స్థానం కు 14మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరి భవితవ్యం ఎలా ఉండబోతుందో నేడే తెలిసిపోతుంది.

**మొదట నెల్లూరు – చివరన కోవూరు, ఉదయగిరి.......**

మంగళవారం(నేడు )ఉదయం జరిగే ఓట్ల లెక్కింపు లో మొదట నెల్లూరు నియోజకవర్గం ఫలితాలు, చివర్లో కోవూరు, ఉదయగిరి నియోజకవర్గాల ఫలితాలు వెలువడుతాయి. కందుకూరు నియోజకవర్గం లో 271పోలింగ్ కేంద్రాలు ఉంటే 20రౌండ్ ల లెక్కింపు జరుగుతాయి. కావలి లో 314పోలింగ్ కేంద్రాలకు 23రౌండ్ లు, ఆత్మకూరు నియోజకవర్గం లో 278 పోలింగ్ కేంద్రాలకు 20రౌండ్ లు, కోవూరు నియోజకవర్గం లో 324పోలింగ్ కేంద్రాలకు 24రౌండ్ లు, నెల్లూరు సిటీ నియోజకవర్గం కు 248పోలింగ్ కేంద్రాలకు 18రౌండ్ లు నెల్లూరు రూరల్ నియోజకవర్గం కు 285పోలింగ్ కేంద్రాలకు 21రౌండ్ లు, సర్వేపల్లి నియోజకవర్గం లోని 284పోలింగ్ కేంద్రాలకు 21రౌండ్ లు ఉదయగిరి నియోజకవర్గం లోని 323పోలింగ్ కేంద్రాలకు 24రౌండ్ లలో ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు... ఓట్ల లెక్కింపు 8గంటలకు ప్రారంభమైన వెంటనే మొదట పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు ప్రారంభిస్తారు. జిల్లా మొత్తం మీద 25,846మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అర్ధగంట తరువాత ఈ. వి.ఎం. ల లోని ఓట్ల లెక్కింపు కార్యక్రమం కు శ్రీకారం చుట్టుతారు.

**3600మంది సిబ్బంది........**

ఎన్నికల ఓట్ల లెక్కింపు కు 3600మంది సిబ్బంది ని నియమించారు. వీరికి ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. వీరిలో 1100మంది ప్రత్యేక్ష లెక్కింపు లో ఉంటారు. లెక్కింపు తో సంభందం లేకుండా 2500మంది పరోక్షంగా విధుల్లో పాల్గొంటారు.లెక్కింపు లో ఎవ్వరికైనా ఆరోగ్యం సమస్య వస్తే అప్పటికప్పుడు వారి స్థానం లో మరొకరిని తెచ్చే విదంగా కూడా చర్యలు తీసుకొన్నారు.

## కామాక్షితాయి గ్రామోత్సవం



**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్)**జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధి చెందిన జొన్నవాడ గ్రామంలో కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు రావణాసేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు ఉత్సవ విగ్రహాలను మండపంలో కొలువు తీర్చి పూలతో శోభయామానంగా అలంకరించి తిరుచా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవానికి హైదరాబాద్ చెందిన చెవిరెడ్డి సురేందర్ రెడ్డి, శైలజా రెడ్డి దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశారాధన, బేరి పూజ, సప్తపతి, పారాయణాలు రుత్వికులు నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రావణాసేవపై కొలువు తీర్చి విద్యుత్ దీపాలతో, పూలతో శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాన్ని భక్త జన సందోహం నడుమ మేళ తాళాలతో, భాజా భజంత్రీలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రావణాసేవ ఉభయకర్తలు దామరమడుగు గ్రామానికి చెందిన పలగాని సంజీవరెడ్డి, పలగాని వైబవ్ రెడ్డి లు ఉభయ వ్యవహరించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి భక్తుల వినోదానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.లి నేడు వెండి నంది సేవ :- శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి మంగళవారం భక్తులకు వెండి నంది సేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని ఆలయ ఈవో, వి. గిరికృష్ణ పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.

## ఈసీఐ మార్గదర్శకాల మేరకే కౌంటింగ్ విధులు నిర్వహించాలి

- ఆలస్యం కాకుండా రౌండ్లవారీగా ఫలితాలను ప్రకటించాలి
- ఓట్ల లెక్కింపునకు ముందు కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన కల్పించండి
- కౌంటింగ్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదారియా



2లో...

## కౌంటింగ్ కు మూడంచెల పటిష్ట భద్రత

-జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు
-సాయుధ బలగాల, పెట్రోలింగ్, మొబైల్ పార్టీలతో మోహరింపు
- అల్లర్లు ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు
-జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ హెచ్చరిక



2లో...

## నేడే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు

- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- నేటి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు
- రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడి
- కౌంటింగ్ కేంద్రానికి చేరిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ తెలిపారు. సోమవారం సాయంత్రం కనుపర్తిపాడు లోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్

మిగతా 2లో

# కోవూరు నియోజకవర్గం

### కాగిత కళాకృతుల తయారీపై శిక్షణ



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-పిల్లలలో దిగుణీకృతమైన సామర్థ్యాలను, నైపుణ్యాలను వెలికితీసి, ఆ కళలలో మరింత రాణించేలా కృషి చేయడానికే వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని కే.మంజులత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో సోమవారం పిల్లలకు కాగిత కళాకృతుల తయారీపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల్లో చదువుతోపాటు సహపాఠ్య కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాగితంతో కళాకృతులు తయారీని ఒరిగమి అంటారని, కళాకృతుల తయారీ ఒక కళని అన్నారు. అనంతరం విద్యార్థులు కాగితంతో తయారుచేసిన కళాకృతులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, గ్రంథపాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపు



(కోవూరు నియోజకవర్గం సూర్యా మేజర్ న్యూస్)

నెల్లూరు నగరంలోని విపిఆర్ ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ నాయకుల తాకిడి మళ్లీ మొదలైంది. 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం వేమిరెడ్డి దంపతులు సొంత వ్యాపారాల నిమిత్తం బయటకు వెళ్లిన విషయం అందరికి తెలిసిందే. ఈ క్రమంలో నిన్నటి రాత్రి వేమిరెడ్డి దంపతులు తిరిగి నెల్లూరులోని విపిఆర్ నివాసం వద్దకు చేరుకున్నారు. కోవూరు నియోజకవర్గంలోని తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలవడానికి పోటెత్తారు. కలిసి గెలుపు పై వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు, అలాగే గంగపట్నం గ్రామం నుండి నాయకులు చేవూరు శ్రీనివాసులురెడ్డి, చేవూరు కళ్యాణ్ రెడ్డి, చింతల విజయ, సుధాకర్ తదితరులు పాల్గొని కోవూరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలవనున్నారని తమ సంతోషాన్ని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి పంచుకున్నారు.

### ఉదయగిరిలో 85.6 మిల్లీమీటర్ల వర్షం

ఉదయగిరి మేజర్ న్యూస్ ఉదయగిరి ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి 5:30 వరకు 85.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది ఉరుములు మెరుపుల దాటికీ గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు అనేక చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది ఉదయం 9 గంటలకు విద్యుత్ సరఫరాను సిబ్బంది పునరుద్ధరించారు మండలంలోని నేలటూరు గడ్డం వారి పల్లి వెంకటరావుపల్లి చెరువుల్లో కొద్దిపాటి వర్షపు నీరు చేరింది

# మరికొన్ని గంటల్లో నేతల భవితవ్యం





బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం రేపటి రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుండడంతో రాజకీయ పార్టీల నేతల భవితవ్యం మరికొన్ని గంటల్లోనే తేలనుంది. మే 13వ తేదీన రాష్ట్రంలో నాలుగో విడత పోలింగ్ పూర్తయిన నాటినుండి నేటి వరకు ప్రధాన పార్టీ నేతలు అంతా ఓటర్ల తీర్పుపై ఉత్కంఠత తోనే కాలం గడిపారు. ఈనెల ఒకటవ తేదీన సార్వత్రిక ఎన్నికల చివరి దశైన ఏడో విడత పోలింగ్ పూర్తికాగానే ఆరోజు సాయంత్రం 6:30 నిమిషాలు పైన ఇబ్బడి ముబ్బడిగా ఎగ్జిట్ పోల్స్ వెలుగు చూశాయి. దీంతో ఎగ్జిట్ పోల్ కోసం ఎదురుచూసిన నేతలకు మిశ్రమ స్పందన లభించింది. ఇందుకు సంబంధించి అధిక సంఖ్యలో ఎగ్జిట్ పోల్స్ అన్ని కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి కి అధికారం కట్టబెట్టాయి. రెండు మూడు ఎగ్జిట్ పోల్స్ అందుకు భిన్నమైన తీర్పును వెలువరించాయి. ఈ మిశ్రమ ఎగ్జిట్ పోల్స్ తో ఆయా పార్టీ నేతల్లోనూ కార్యకర్తల్లోనూ కొంత సందిగ్ధత కనిపించింది. ఈ సందిగ్ధతకు.. ఓట్ల లెక్కింపు చరమగీతం పలకనుంది. దీంతో పందెం రాయుళ్లలో కొందరిలో ఉత్సాహం.. మరికొందరిలో నైరాశ్యం కనిపిస్తుంది. ఏది ఏమైనా ఓట్లు లెక్కింపు సమీపించేసరికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీ నేతలు వారి వారి భవితవ్యాలను తెలుసుకునేందుకు తీవ్రంగానే ఎదురుచూడడం వారి వంతు అయింది. ఇదిఇలా ఉండగా అన్ని నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు వారి నేతలకు వచ్చే ఓట్లు లెక్కింపులలో.. వచ్చే ఓట్లతో బేరీజు వేసుకునేలా వారి వారి స్థాయిలో గణాంకాలను రూపొందించుకుంటున్నారు. కోవూరు నియోజకవర్గం లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి ఏ ఏ మండలాల్లో.. ఏఏ గ్రామాలలో.. ఏ పోలింగ్ బూతులలో మెజార్టీ వస్తుందో ఆ పార్టీ నేతలు అభిమానులు పట్టికలు రూపొందించుకుంటున్నారు. అదే తరహాలో అధికార పార్టీ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అనుచరులు సైతం వారి వారి లెక్కల్లో మునిగి తేలుతున్నారు. మొత్తం మీద మరికొన్ని గంటల్లో అసలు లెక్కలు బయటపడే సమయం ఆసన్నం కావడంతో ఊహాగానాలు.. లెక్కలు.. తీసివేతలు అన్ని పటాపంచలు కానున్నాయి.

# దళితులపై దాడి..



- ఫిర్యాదు తీసుకోలేదని బాధితులు ఆరోపణ.

విడవలూరు మేజర్ న్యూస్.మండలంలోని అన్నా రెడ్డిపాలెం దళిత వాడికి చెందిన ఈదురు విగ్నేష్ అనే యువకుడు పై స్థానికంగా ఉన్న సురగని శ్రీనివాసులు సురగాని గోపి సురగాని యశ్వంత్ మడపర్తి వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు పాత కక్షలు మనసులో ఉంచుకొని దాడి చేసిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది బాధితుల కథనం మేరకు గ్రామానికి చెందిన మాధవి అనే మహిళ ఇంట్లో పుట్టినరోజు వేడుకలు జరుగుతుండగా ఆ వేడుకల్లో బెలూన్స్ డెకరేషన్ చేసేందుకు వచ్చిన ఈదురు విగ్నేష్ అనే యువకుడ్ని అదే గ్రామానికి చెందిన సూరగని శ్రీనివాసులు సురగాని గోపి సూరగాని యశ్వంత్ మడపర్తి వెంకటేశ్వర్లు అనే వాళ్ళు పాత కక్షలు మనసులో ఉంచుకొని దాడి చేశారు ఈ విషయాన్ని గ్రహించిన మాధవనే మహిళ అడ్డుపడగా ఆ మహిళపై కూడా ఆ నలుగురు దాడి చేసినట్లు తెలిపారు దీనిపై విడవలూరు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఎస్సై ఫిర్యాదు తీసుకునేందుకు నిరాకరించినట్లు బాధితులు ఆరోపించారు దీంతో కోవూరు ప్రభుత్వ వైఎస్ఆర్ కి వెళ్లి గాయపడిన బాధ్యతలు చికిత్స తీసుకొని స్థానికంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది వెంటనే బాధితుల ఫిర్యాదు చేసుకొని కుల వివక్షతకు గురైన బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అయితే దీనిపై ఎస్సై రాజును వివరణ కోరగా తమకు దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

### పొంగూరులో పుస్తకావిష్కరణ

### -విద్యను అభ్యసిస్తూనే రచయితగా రాణిస్తున్న సుబ్బారెడ్డి

### - స్వగ్రామంలో ఆత్మీయ సన్మానం

మర్రిపాడు మేజర్ న్యూస్ : మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామానికి చెందిన సద్ద సుబ్బారెడ్డి రచించిన అశ్విత అనే పుస్తకం ఆవిష్కరణను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి హైదరాబాదులో సిఏ చదువుతూ ఖాళీ సమయాల్లో తన నైపుణ్యాన్ని కోల్పోకుండా ఓ రచయితగా ఎదిగాడు. ఆయన రచించిన ఆ నవలను స్వగ్రామమైన పొంగూరులో పుస్తక రూపంలో గ్రామస్తులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, తనకు చదువు నేర్పిన గురువుల మధ్య ఆవిష్కరించడం జరిగింది. మొట్టమొదటిసారిగా పుస్తకాన్ని ఆవిష్కరించడంతో గ్రామస్తులు సుబ్బారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా శాలువా పూలమాలలతో సత్కరించారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం విద్యార్థులచే



నృత్య ప్రదర్శన చేయించారు. ఆ నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి స్నేహితులు శ్రీధర్, దామిరెడ్డి పెంచల్ రెడ్డి, పివి రమణయ్య, ఎడ్లపల్లి వెంకట కృష్ణ మోహన్, నాగేశ్వరి, ఎడ్లపల్లి మురళీకృష్ణ, డాక్టర్ వైవి రమణ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేతామన్నేరుకి వరద ప్రవాహం



మర్రిపాడు మేజర్ న్యూస్ : మర్రిపాడు మండలంలోని పడమటినాయుడుపల్లి, చుంచులూరు మీదుగా ప్రవహిస్తున్న కేతామన్నేరు వాగులోకి వరద ప్రవాహం పెరుగుతోంది. గత రెండు రోజులుగా వాతావరణం చల్లబడినప్పటికీ మండలంలో అతి కొద్ది వర్షపాతమే నమోదయింది. ఈ తరుణంలో ఎగువ ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదైనందున ఈ వాగులోకి పెరుగుతోందని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. చాలా మాసాల తర్వాత వాగులోకి వర్షపు నీరు రావడంతో పరివాహ ప్రాంత ప్రజలకు ఊరటను ఇచ్చింది.

**CHANGE OF NAME**

I, IMMADISETTY VENKATA SATYA SAI KHANVISH (Old Name) Bearing passport No. N3644135, resident of FLAT NO.202, SSV Estate, Platinum Residency, 10th Street, Ramji Nagar, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as IMMADISETTY VENKATA SATYA SAI KHANVESH S/o IMMADISETTY VENKATA RAMAKRISHNA (New Name).

# దుర్భరం... అశ్వనీపురం గిరిజన వాసం





## -నిధులు రాక... నిర్మాణాలు సాగక...

## -గుడిసెలకే పరిమితం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రోడ్డుకు దూరంగా, పొలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న గిరిజనులు(యానాదులు) ప్రభుత్వ నిర్లక్ష్యంతో తాటాకు పూరిగుడిసెలకే పరిమితమై నివాసాలుంటూ దుర్భర పరిస్థితితో కొనసాగుతున్న వైనమిది. ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం సమీపంలోని పొలాల మద్య జీవనం సాగిస్తున్న గిరిజనులు పలువురు దశాబ్ధకాలంగా పక్కాగృహాలకు నోచుకోవడం లేదు. గతంలో పొలాల మద్య తాటాకు పూరిగుడిసెలు నిర్మించుకున్న ఆ గిరిజనుల్లో 12మందికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరుచేయగా నిర్మించుకున్నారు. మిగతా 15మందికి పదేళ్ళ క్రితం పక్కాగృహాలు మంజూరుకాగా ఆగిరిజనులు ఉన్న ఇళ్ళను తొలగించి పక్కాగృహాల నిర్మాణాలు ప్రారంభించి ఆప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసాలంటడసాగారు. తీరా చూస్తే వారికి బిల్లులు మంజూరుకాలేదు. దాంతో ఇళ్ళ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. మరో 10మందికి పక్కాగృహాలు అవసరమై ఉన్నాయి. ఇక ఆ విషయం గురించి ఎందరికి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోనందున వారికి స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్థోమత లేక కూలీనాలీ పనులద్వారా జీవనం సాగిస్తూ తాటాకుపూరి గుడిసెల నివాసాలకే పరిమితమయ్యారు. గిరిజనులకు ఎన్నెన్నో పథకాలు అంటున్న ప్రభుత్వాలు వారు అనాదిగా రహదారులు, సైడుకాలువలు ,తాగునీటి వసతిలేకుండా నానా అవస్థలు పడుతుండగా ఏడాదిన్నర క్రితం సిమెంటురోడ్లు నిర్మించారు. తాగునీరు అందిస్తున్నారు. సైడుకాలువలు మాత్రం నిర్మించలేదు. కాగా రెండు కుటుంబాల వారు పక్కాగృహనిర్మాణ పనులు నిలిచిపోగా ప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటుండగా మూడేళ్ళ క్రితం ఆగుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికసాయం అందించకపోగా కనీసం వారికైనా పక్కాగృహాలు మంజూరుచేయలేదని వారు ఆవేదనతో తెలిపారు. తమకు గతంలో నిలిచిపోయిన గృహాల బిల్లులు చెల్లించి వాటిని పూర్తిచేసుకునే అవకాశం కల్పించాలని, ఇంకా అవసరమైన వారికి పక్కాగృహాలు మంజూరుచేయాలని పదేపదే ఏళ్ళతరబడి విలేకరులకు విన్నవించినా, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మొరపెట్టుకుంటున్నా ఏమాత్రం ఫలితం లేకపోతుందని వారు తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిద దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిద కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా నానా అవస్థలు పడుతున్న అశ్వనీపురం గిరిజనుల గృహనిర్మాణ బిల్లులు చెల్లించాలని, లేదా కొత్త ఇళ్ళు మంజూరుచేయాలని వారు కోరుతున్నారు. తరచూ అధికారులు వచ్చి తమకు ఇళ్ళు మంజూరుగురించి వివరాలు నమోదుచేసుకుంటున్నారని, అయినా ఇంకా ఎలాంటి మంజూరులు లేవని వారు పేర్కొన్నారు. పాలకులు కానీ, ఉన్నతాధికారులుకానీ స్పందించి ఆగిరిజనుల తాటాకు గుడిసెల నివాసాలను తప్పించి పక్కాగృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు అవస్థల్లో ప్రజలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురైనారు చిన్న పాటి వర్షానికిఏఎస్పేట బస్టాండ్ సెంటర్లో రోడ్డుపై నీరు ఎటు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో రోడ్డుపైనే వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు అవస్థలకు గురైనారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు

# పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పలు పంచాయితీల్లో పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్నారు. మురుగు కాలవల్లో వ్యర్థాలు పేరుకుని పోయి చిన్నపాటి వర్షానికి పొంగి పొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో మురుగు రహదారుల పైకి వచ్చి చేరుతూ తీవ్ర దుర్గం దాన్ని వెదజల్లుతూ, అటుగా ఎవరు వెళ్ళలేని పరిస్థితి నెలకొని ఉంటున్నాయి. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పంచాయతీల్లో పారిశుద్ధ పనులు చేపట్టాలని ఎంపీడీవో తాజ్ మగ్రూర్ పంచాయతీ పాలకవర్గానికి ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ఈ క్రమంలో పాతదేవరాయపల్లి, అనంతసాగరం, సోమశిల తదితర పంచాయతీల్లో పనులను నిర్వహిస్తున్నారు. ఈ తరహా పనులతో మురుగు నీరు సాఫీగా ముందుకు సాగిపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి.

# ఆత్మకూరు నియోజకవర్గం

## . "కంచి" సామాజిక సేవా దాతృత్వం

## - సంబరపడుతున్న జనం

## -అమోఘసేవలకు శతకోటి వందనం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి 14నెలలుగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఏడునెలలుగా కొనసాగిస్తుండగా సోమవారం ఇటీవల మృతిచెందిన ఏడుగురి కుటుంబాలకు,10వేల రూపాయల వంతున 70వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. నిత్యాన్నదానం కార్యక్రమంతోపాటు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి గతఅక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. దాంతోపాటు ఆత్మకూరులో మృతదేహాలను తరలించేందుకు కైలాసరథాన్ని , నాలుగు శీతల శవపేటికలనుకూడా స్వంత నిధులతో సమకూర్చారు. సోమవారం ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, సభ్యులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు ఆత్మకూరులోని 8వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన గుండ్లూరు సుబ్బారావు కుటుంబాన్ని, 5వవార్డులో ఇటీవల మృతిచెందిన ఉప్పుటూరు సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ,8వవార్డుపరిధిలో మృతిచెందిన గాలి కమలమ్మ కుటుంబాన్ని, 1వవార్డు పరిధిలో మృతిచెందిన కోలా అంకమ్మకుటుంబాన్ని,అదేవార్డులో ఇటీవల మృతిచెందిన నల్లగట్లపెంచలయ్య కుటుంబాన్ని, 18వవార్డుపరిధిలో మృతిచెందిన షేక్ మునీర్జ కుటుంబాన్ని, అదేవార్డుపరిధిలో మృతిచెందిన షేక్ పర్విన్ కుటుంబాన్ని ట్రస్ట్ చైర్మెన్ పరమేశ:్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 70వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపడంతోపాటు అయినవారే ఆదుకోని నేటి తరుణంలో కంచి పరమేశ్వరరెడ్డి ఈవిధంగా సాయమందించడం అత్యంత సంతోషదాయకంగా ఉందంటూ పులకించిపోయి ఆనందబాష్పాలు రాల్సి ఆయనసేవానిరతికి శతకోటివందనాలు తెలిపారు. కంచి వితరణం సమాజంలో అన్నివర్గాలకు అత్యంత ప్రయోజనకరంగా ఉందని వారంతా కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. సామాజికసేవ లక్ష్యంగా, మానవసేవయే మాధవసేవగా భావిస్తూ, సేవలోనే అత్యంత సంతృప్తి లభిస్తుందని, అందుకే తనవంతుగా తమ ట్రస్ట్ ద్వారా తన జన్మభూమి ఆత్మకూరులో సేవలందించాలని సంకల్పించానని, స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తున్నానని, అందరి సహకారంతో తమ సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నానని పేర్కొంటున్న పరమేశ్వరరెడ్డి సేవలను వారు కొనియాడి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈసేవలతోపాటు ఈ మండువేసవిలో ప్రయాణీకుల సౌకర్యార్థం వారి దాహార్తి తీర్చేందుకు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద పెద్దఎత్తున కూలింగ్ తాగునీరు, మజ్జిగ సరఫరా కేంద్రాన్ని కూడా కంచి ప్రారంభించారు. నిత్యం రద్దీగా ఉండే నెల్లూరుపాళెం కూడలిలో కూడా ఆయన తాగునీటి సరఫరా కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. దాంతో జనాలు ఈగ్రీష్మతాపంలో చల్లటితాగునీటితో ఉపశమనం పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రస్ట్‌సభ్యులు, ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు, తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## విద్యుదాఘాతంతో గేదెల మృతి



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలోని ఎర్రబెల్లి పాలెం ప్రాంతానికి చెందిన తిరుమల శెట్టి హజరత్తయ్య కు చెందిన రెండు గేదెలు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు ఆయన తెలిపారు హజరత్త య్య ఇంటి సమీపంలోని పశువుల కొట్టం పైభాగాన వెళుతున్న విద్యుత్ సరఫరా తీగ రాత్రి సమయంలో తెగిపడిపోవడంతో అక్కడే ఉన్న గేదెలను తాకడం వలన అవి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు ఈ రెండు గేదెలు మా కుటుంబ జీవనాధారంగా ఉన్నాయని వాటిని కోల్పోవడం వలన మా జీవనాధారంతో పాటు సుమారు ఒకటిన్నర లక్షల రూపాయలు నష్టపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులు పరిస్థితిని పరిశీలించి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

## రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరులోని బంగ్లా సెంటర్ నుండి చాకలికొండ వైపు వెళ్లే రహదారి ఆరంభంలోనే ఆర్ అండ్ బి స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు నిర్వాహకంతో వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేక రోడ్డుపైనే నిలిచింది ఈ పరిస్థితితో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు పాదచారులు సైతం సక్రమంగా వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు ఈ పరిస్థితి ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం అనుకునే ఉన్న అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తూ ఉండటమే ఈ పరిస్థితి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనను సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలించి వర్షపు నీరు వెళ్లే అవకాశాన్ని కల్పించి అటు వాహనదారులకు పాదచారులకు సౌకర్యవంతం చేయగలరని పలువురు కోరుతున్నారు

## ఉదయగిరిలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరిలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహించారు. సోమవారం స్థానికసామాజిక ఆరోగ్య కేద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ తో కూడిన నినాదాలు చేసారు పంచాయితీ బస్టాండ్ లో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్జీ నౌషద్ బాబు, గండిపాలెం పీహెచ్సీ హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రజలకు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా గురించి అవగాహన కల్పించారు. రాత్రి నిద్రించే సమయంలో శరీరాన్ని పూర్తిగా కప్పి ఉండే లేత రంగు దుస్తులు, దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సైకిల్ పై సవారి ఆరోగ్యానికి రహదారి



## సైకిల్ దినోత్సవ సందర్భంగా చిరు కథనం

**వింజమూరు మేజర్ న్యూస్**రోజుకు కనీసం 30 నిమిషాలు సైకిల్ పై సవారీ చేసినట్లయితే మన ఆరోగ్యానికి రహదారిగా ఉంటుందని పలువురు నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా చిన్న వ్యాసం రోజు కనీసం 30 నిమిషాలు సైకిల్ తొక్కడం వల్ల శారీరకంగా బరువు తగ్గడమే కాకుండా ఎముకలు గట్టి పడతాయి ప్రస్తుత సమాజంలో ప్రజలంతా బిజీగా ఉండడంతో వ్యాయామానికి దూరం అవుతున్నారు శారీరక శ్రమ తక్కువ కావడం బెస్ట్ జాబ్స్ కావడం వలన చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు వ్యాయామం చేయలేని వారికి సైకిల్ తొక్కడం సులువైన మార్గంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు. కార్యాలయాలకు కానీ దుకాణాలకు కానీ షాపింగ్ లకు కానీ వెళ్ళేటప్పుడు సైకిల్ ను ఉపయోగిస్తే భౌతికంగా ఉల్లాసంగా ఉండడంతో పాటు ఆరోగ్య పరంగా శరీరానికి వ్యాయామం అందుతుందని అంటున్నారు రోజు కనీసం 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కినట్లయితే అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు శరీరంలో కొవ్వులు కలిగిస్తుంది జీవక్రియను మెరుగుపరుస్తుంది కండరాలు బలపడే విధంగా చేస్తుంది అలాగే రక్తంలో కొవ్వు స్థాయిని తగ్గించే విధంగా ఉంటుంది గుండె ఊపిరితిత్తులు రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తుంది

సైకిల్ పై వెళ్లేవారు వాహనాలపై వెళ్లే వారి కంటే తక్కువ కాలుష్యానికి గురవుతారు అందుచేత వారికి ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది సాధారణ సైక్లింగ్ గుండె జబ్బుల నుంచి రక్షిస్తుందని తెలియజేస్తున్నారు. రోజుకు 30 నిమిషాల కంటే ఎక్కువ సైకిల్ తొక్కినట్లయితే మధుమేహం వచ్చే అవకాశం 40 శాతం తగ్గుతుందని పరిశోధకులు తెలియజేస్తున్నారు సైకిల్ తొక్కడం వలన ఎముకల బలం సమతుల్యత సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది ఎముకల పగుళ్లు విరగడం లాంటి సమస్యలను నివారిస్తుంది సైకిల్ తొక్కడం వల్ల కీళ్లపై ఒత్తిడి తక్కువ కలుగుతున్నందువల్ల అధిక ప్రయోజనాలు ఉంటాయి అంతేకాకుండా తొడలు బిరుదుల వద్ద పేరుకుపోయిన కొవ్వు కరుగుతుందని తెలియజేస్తున్నారు ఏకాగ్రత చురుకుదనం పెరుగుతాయి మానసిక ఒత్తిడి ఆందోళన వంటి మానసిక ఆరోగ్య పరిస్థితులు తగ్గుతాయి సైకిల్ తొక్కడం వలన మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

## వెంకటంపేట: రూ.70 వేలు పలికిన లడ్డు



**దుత్తలూరు మేజర్ న్యూస్.** దుత్తలూరు మండలం వెంకటంపేట వీరాంజనేయ స్వామి లడ్డూ వేలంపాట ఆసక్తికరంగా జరిగింది. గ్రామానికి చెందిన పిల్లి వెంకటరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులు లడ్డూను70వేలకు దక్కించుకున్నారు. 14 కిలోల లడ్డూను గ్రామానికి చెందిన ఎడమ కంటి వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు పిల్లి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## దుత్తలూరులో ప్రత్యేక పోలీస్ పికెట్



**దుత్తలూరు మేజర్ న్యూస్.** దుత్తలూరు మండల వ్యాప్తంగా 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేఖర్ల తో ఆయన మాట్లాడుతూ.. కౌంటింగ్ నేపథ్యంలో ఎవరూ సభలు, ర్యాలీలు నిర్వహించరాదని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పలు గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు పోలీస్ లకు సహకరించాలన్నారు.

# ఉదయగిరిలో 144 సెక్షన్

**ఉదయగిరి మేజర్ న్యూస్** కౌంటింగ్ సందర్భంగా ఉదయగిరి సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సిఐ వేల్పుల గిరిబాబు పేర్కొన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సంబంధించి సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు భూమి కూడా ఉండరాదు అన్నారు 30 పోలీస్ యాక్ట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబరాలు ర్యాలీలు నిషేధమన్నారు సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఉదయగిరి పట్టణంలోని టిడిపి వైసిపి కార్యాలయాలతో పాటు ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు శాంతిభద్రతలకు విఘతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులో నమోదు చేస్తామన్నారు

## మందు బాబుల కష్టాలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మద్యం విక్రయాల్లో డిజిటల్ లావాదేవీలను అమలు చేయడంతో మందుబాబుల కష్టాలు తప్పడం లేదు కొందరు దుకాణాలు వద్ద ఫోన్ ద్వారా మద్యం తీసుకెళ్లే వారిని బతిమిలాడి వారి ద్వారా ఫోన్ పే చేయించుకుని మద్యం తీసుకెళ్తున్నారు మద్యం కోసం ఇంత కష్టపడినా దుకాణాలు అన్ని జయ బ్రాంచ్ మాత్రమే విక్రయిస్తున్నారని మందు బాబులు ఆరోపిస్తున్నారు. మరోవైపు కౌంటింగ్ సందర్భంగా సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి మద్యం దుకాణాలు మూతపడ్డాయి బుధవారం యధావిధిగా దుకాణాలు తెచ్చుకొని ఉన్నాయి దీంతో సోమవారం మద్యం కోసం మందు బాబులం దుకాణాలు వద్ద బాలు తీరారు ఈ నేపథ్యంలో డిజిటల్ మందుబాబులు మరింత నిరాశ గురి చేస్తున్నాయి

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు- ఎస్ఐ అనూష

**సీతారామపురం మేజర్ న్యూస్** ఎన్నికల కౌంటింగ్ వేళ సీతారామపురం మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందని శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని సీతారామపురం ఎస్ఐ పత్తిపాటి అనూష తెలిపారు సోమవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 144 సెక్షన్ అమల్లో ఉన్న కారణంగా బస్టాండ్లో మద్యం సేవించి ఎవరు కనిపించిన గుమ్మికూడి మాట్లాడుకుంటున్న బాణాసంచా లాంటి పేల్చిన ర్యాలీలు సభలో నిర్వహించిన అటువంటి వారి పైన కేసులు నమోదు చేస్తానని తెలిపారు

## రైతు భరోసా కేంద్రంలో చోరీ



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం మలికొండ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు రైతు భరోసా కేంద్రం తాళం పగలగొట్టి చోరీ చేసినట్లు చాకలి కొండ పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు రెడ్డి అగ్రికల్చరల్ సహాయకులు పావని కలిసి సోమవారం వింజమూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అగ్రికల్చరల్ అసిస్టెంట్ తెలిపిన వివరాల మేరకు శనివారం తమ విధులు ముగించుకొని ఎప్పటిలాగే ఆర్బికేకు తాళాలు వేసి ఇంటికి వచ్చామని తెలిపారు ఆదివారం సెలవు దినం కావడంతో కార్యాలయానికి రాలేదని తెలిపారు సోమవారం గ్రామానికి చెందిన మబ్బు అశోక్ ఫోన్ చేసి రైతు భరోసా కేంద్రం యొక్క తలుపులు పగలగొట్టి అందులో ఉన్న వస్తువులను చోరీ చేశారని తెలియజేయడంతో వెంటనే రైతు భరోసా కేంద్రానికి గ్రామస్తులతో కలిసి వెళ్లేమని తెలిపారు లోపలికి వెళ్లి చూడగా టీవీ గ్యాస్ స్టవ్ ఫ్రెజర్ కుక్కర్ పెన్ డ్రైవ్ విత్తన పరీక్ష కిట్టు సీలింగ్ ఫ్యాన్ చోరీకి గురైనట్లు గుర్తించామన్నారు దొంగతనం గురించి పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# కావలి నియోజకవర్గం

## వేరుశెనగ పంట వర్షపాతం ఆందోళనలో రైతులు

**ఉదయగిరి మేజర్ న్యూస్** మండల పరిధిలోని కృష్ణారెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చేతుకొచ్చిన వేరుశనగ పంట నీట మునిగి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది గ్రామానికి చెందిన దేవసాని శ్రీనివాసులురెడ్డి తనకు ఉన్న ఒకటిన్నర ఎకరాలు సుమారు 40000 ఖర్చు చేసి వేరుశనగ పంట సాగు చేశాడు పంట కోత దశకు రావడంతో గత రెండు రోజుల క్రితం కూలీలచే పంట పీకించి మిషన్ ఆడించేందుకు ఓదులను పొలంలో ఉంచాడు ఆది సోమవారాల్లో కురిసిన భారీ వర్షాలకు పొలంలో నీరు చేరి ఓదలెన్ని నీటి మునిగిపోయాయి దీంతో కాయ నాణ్యత దెబ్బతిన్నడంతో పాటు మొలకలు వచ్చాయి ఆరుగాలంకష్టించి తీరా పంట చేతికందే సమయంలో వర్షం కారణంగా పంట దెబ్బతిని తీవ్రంగా నష్టం జరిగినట్టు రైతు వాపోయాడు అలాగే ఇటీవల సాగు చేసిన వేరుశెనగ పంట పొలాల్లో సైతం వర్షపు నీరు నిలవ చేరడంతో విత్తనం దెబ్బతిని మొలక శాతం భారీగా తగ్గే అవకాశం ఉందని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వ్యవసాయ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని రైతుల వేడుకుంటున్నారు

## యథేచ్ఛగా రోడ్డు మెటల్, మట్టి దందా

## నిర్వహిస్తున్న హైవే కాంట్రాక్టర్

## ట్రిప్పు మట్టి రూ 1500 లకు విక్రయం



**జలదంకి, మేజర్ న్యూస్ :-** కావలి - ఉదయగిరి హైవే రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డుకు తోలాల్సిన గ్రావెల్, పాత రోడ్డు తవ్విన మెటల్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో యథేచ్ఛగా అక్రమ లేఔట్లకు ఏదేచిగా తోలుతూ తన దందా కొనసాగుతోంది. ఒక టిప్పర్ మట్టిని రూ 1500 చొప్పున బహిరంగంగా విక్రయిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ దందా బహిరంగంగా కొనసాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. జలదంకి మండలంలోని జలదంకి జమ్మలపాలెం గ్రామంలో ఈ అక్రమ మట్టి దందా కొనసాగుతోంది. అండర్ గ్రౌండ్ పాసింగ్ బ్రిడ్జి లైనింగ్ కోసం కేటాయించిన రోడ్డు స్థలంలో చౌడు మట్టి ఉందని వెడల్పులో భారీ పోక్ లైన్ లతో మట్టిని తొలగిస్తున్నారు. ఆ మట్టిని ఒక్కో టిప్పర్ కి పోసి 1500 రూపాయలను వసూలు చేస్తున్నారు. అక్రమ లే అవుట్ దారులు ఈ మట్టిని కొనుగోలు చేసి వెంచర్ల తో పాటు, ఇళ్ళకు తోలుతున్నారు. నిబంధనల ప్రకారం ఈ మట్టిని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాల్సి ఉంటుంది. లేకుంటే మట్టి తొలగించే గ్రామాల్లో రోడ్లకు ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో రూ.1500 రూపాయల చొప్పున టిప్పర్ మట్టిని విక్రయించి అందిన కాడికి దోచుకుంటున్నారు. రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఈ అక్రమ రవాణా గురించి కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గ్ర విక్రయిస్తున్నామని క్షేత్రస్థాయిలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి ఈ అక్రమ మట్టి విక్రయాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## వీధి దీపాలకు మరమ్మత్తులు నిర్వహించండి.



**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలో కొత్తూరు గ్రామం లో గత కొంతకాలంగా వీధి దీపాలు మరమ్మత్తులకు నోచుకోక చిమ్మ చీకటిలో కాలం గడుపుతున్నారు గ్రామ ప్రజలు.త్వరగతిన వీధిదీపాలను మరమ్మతులు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. చీకటి కాలం కావడంతో విషపురుగులు రోడ్లపై సంచరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలను మరమ్మత్తులు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎగ్జిట్ పోల్స్ అన్నీ వైసీపీకే అనుకూలం: ఉప్పల శంకరయ్య గౌడ్



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం వరిగొండ పంచాయతీ పరిధిలోమండల వైసీపీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ స్థానిక వైసిపి నాయకులు గూడూరు విష్ణు మోహన్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా వచ్చాయని జూన్ 4వ తేదీ జరుగు ఓట్ల లెక్కింపులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా కౌంటింగ్ సమయంలో సంయమనం పాటించి బాధ్యతగా వ్యవహరించాలని వారు కోరారు. ప్రత్యర్థులు ఎన్ని కవ్వింపు చర్యలకు పాల్పడ్డా కూడా హుందాగా వ్యవహరించాలని కార్యకర్తలను కోరారు. ఫలితాల అనంతరం కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా కాకాని గోవర్ధన్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. అలాగే రాష్ట్రంలో మరొకసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం థర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జానా శ్రీనివాసులు గౌడ్, శేషు, నిడిగుంట మల్లికార్జున్, అమరేంద్ర, వల్లూరు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ సందర్బంగా పోలీసులు ఆంక్షలు.



**కావలి మేజర్ న్యూస్:-**కావలి రూరల్ మండలంలో ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పోలీస్ ఆంక్షలు విధించారు.కావలి రూరల్ మండల ప్రజానీకానికి పోలీసులు పలు హెచ్చరిక జారీ చేశారు.కావలి నియోజక వర్గానికి సంబందించి జూన్ 4వ తారీఖున జరుగు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా మండల వ్యాప్తంగా 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఎక్కడ కూడా నలుగురు అంతకంటే ఎక్కువగా బహిరంగ ప్రదేశాలలో గుమిగుడి ఉండరాదని. ఎలాంటి పని లేకుండా రోడ్డుమీద తిరగరాదని సిఐ కే శ్రీనివాసరావు హెచ్చరించారు.ఎవరైనా అనుమానంగా సంచరించే కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మరణాయుధాలను కలిగి ఉండరాదు.ఎవరు పార్టీలను ఉద్దేశించి మాట్లాడడం ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కోపోద్రిక్తులను చేయివిధంగా గెలుపోటముల గురించి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. సమస్యాత్మక ప్రాంతాలన్ని పోలీసు నిఘా లో ఉన్నాయని.ఎక్కడా బహిరంగ ప్రదేశాలలో భోజనాలు, సంబరాలు కాని చేయరాదనీ ,లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదని జూన్ 6'వ తేదీ వరకు ఎటువంటి విజయోత్సవ ఉత్సవాలు/సంబరాలు కాని చేయుటకు అనుమతులు లేవని సోషల్ మీడియా లో సందేశాలు పంపడం, బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదు.
ఎవరైనా పై పోలీస్ వారి ఆదేశాలు పాటించనట్లయిత చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని రౌడీషీట్స్ ఓపెన్ చేయబడును.అందరూ పోలీసులకు సహకరించి శాంతి భద్రతల స్థాపనకు కృషి చేయాలి పిలుపునిచ్చారు.

## కనుమరుగవుతున్న చిరుధాన్యాలు

**-పెరుగుతున్న ఆదరణ**

**-ఆకాశంవైపు ధరలు**

**-ప్రభుత్వ ప్రోత్సాహం కరువు**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మారుతున్న నాగరికత, అనుకూలంగా లేని వర్షాల పరిస్థితులు,అతివృష్టి,అనావృష్టి, పెరుగుతున్న సేద్యం వ్యయం, మార్కెట్లో అమ్మబోతే అడివి, కొనబోతేకొరివి అన్నచందంగా ఉంటుండడం తదితర సవాలక్ష కారణాలతో చిరుధాన్యాల పంటల సాగు గణనీయంగా తగ్గింది. కొన్ని ధాన్యాలైతే కనుమరుగయ్యాయి. జొన్న, సజ్జ, రాగి, కొర్ర, బరిగె, ఆరుక తదితర పంటల సాగు గణనీయంగా తగ్గి ఈ చిరుధాన్యాలు కనుమరుగయ్యాయి. కాగా కొంతకాలంగా కొన్ని ధాన్యాలకు ఆదరణ పెరింగింది. దాంతో వాటి ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. గతంలో ఈ ధాన్యాల ఆహారం అధికంగా ప్రజలు తీసుకునేవారు. అయితే వారిని అనాగరికులుగా సమాజంలో పరిగణించేవారు. నిరుపేదలుగా, ఆర్థిక వెసులుబాటు లేనందున వరిధాన్యం ఆహారంగా తీసుకోలేని పరిస్థితి ఉంటుంది. క్రమీణా నాగరికత పెరుగుతుండడంతో గ్రామీణ ప్రజల్లో కూడా చైతన్యం పెరిగి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం బాగా తగ్గింది. జిల్లాలోని మెట్టప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, రాపూరు,. తదితర చోట్ల జొన్న, సజ్జ, రాగి, కొర్ర, ఆరుక, బరిగె పంటలు బాగా తగ్గిపోవడంతో మెట్టపొలాలు బీళ్ళుగా దర్శనమిస్తున్నాయి. కంది, మినుము,పెసర,ఉలవ,అలసంద తదితర అపరాల సాగు కూడా కనుమరుగైంది. అప్పట్లో చిన్న రైతులు కూడా చిరుధాన్యాలు, అపరాలను పండిస్తుండేవారు. వాటినే అధికంగా ఆహారంగా తీసుకోవడం, వాటిద్వారా లభించే ముడివ్యర్ధాలు, కుడితి పశువులకు ఆహారంగా, బలవర్ధకమైన శక్తినిచ్చే ఆహారంగా ఉంటుండేది. జొన్న పంటలో ఆత్మకూరు నియోజకవర్గంలోని కాకివాయి జొన్నకు అత్యంత ప్రాధాన్యత ఉండేది. ఈనియోజకవర్గంలోనే అప్పట్లో సుమారు 50వేల హెక్టార్లకు పైచిలుకు జొన్న పంట పండిస్తుండేవారని పెద్దల అభిప్రాయాలనుబట్టి అంచనాలుగా ఉండేవి. సజ్జ, రాగి పైర్లు కూడా దాదాపు 25వేల హెక్టార్లలో పండిస్తుండేవారని చెబుతుండేవారు. దశాబ్దకాలంగా మెట్టప్రాంతాల్లో చూస్తుంటే చిరుధాన్యాలు, అపరాల సాగు గణనీయంగా తగ్గగా మినుము మాత్రం వాణిజ్యపంటగా అధికంగా సాగుచేస్తున్నారు. మెట్టప్రాంతాల్లో ఈపైర్లు తగ్గడంతో అధికంగా వర్జీనియా పొగాకు పంట సాగుచేస్తున్నారు. చిరుధాన్యం పంటలు తగ్గడంతో పశుగ్రాసం కొరత, కూలీలకు ఉపాధి తగ్గడం, తదితర పరిణామాలు చేటుచేసుకొని పశుసంపద కూడా తగ్గింది. అయితే క్రమీణా ఆరోగ్యరీత్యా రాగిసంగటి, ఆరుక, కొర్రలు తదితరాలను భుజించడం శ్రేయస్కరమని వైద్యులే చెబుతుండడం, ముమ్మర ప్రచారం జరగడంతో వాటి గిరాకి పెరగడంతోపాటు ఆదరణ అధికమై ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. ఇతర ప్రాంతాలనుండి వాటిని తెచ్చుకోవాల్సి వస్తోంది.గతంలో జొన్న,రాగి,సజ్జ సంగటి భుజించేవారు పేదరికంతోనేనని, అనాగరికులని అధికంగా భావించేవారు. నేడు ధనికులే వాటిని ఆదరిస్తుండడం, రెస్టారెంట్లలో, విందుల్లో సైతం రాగిసంగటి సరఫరా చేస్తుండడం, జొన్న, సజ్జ రొట్టెలను కూడా పలువురు ఆదరిస్తుండడంతో వాటి గిరాకీ కూడా అధికంగానే ఉంది. అయితే మారిన పరిణామాలకనుగుణంగా ప్రభుత్వ పరంగా ఈ పంటల సాగుకు ప్రోత్సాహం కరువైందని సర్వత్రా భావిస్తున్నారు. ఆదరణపెగిరిన ఈపంటల సాగు ఆత్మకూరు ప్రాంతంలో పరిశీలిస్తే కేవలం 10శాతం కూడా లేదని సంబంధిత అధికారులే పేర్కొన్నారు. ప్రభుత్వం ముమ్మరంగా చిరుధాన్యాల పంటల సాగుకు విరివిగా రాయితీలిచ్చి రైతులను ప్రోత్సహించి ఈ పంటలకు గత వైభవం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దాంతో పాటు ప్రకృతి వ్యవసాయాన్ని కూడా ఈపంటల ద్వారా ప్రోత్సహించి ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారపంటలు అందించేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు.

సూర్య
మంగళవారం 04 జూన్ 2024

# సర్వేపల్లి నియోజకవర్గం

## సోమిరెడ్డికి బ్రహ్మదేవం టిడిపి నాయకులు శుభాకాంక్షలు.



**ముత్తుకూరు జూన్ 3 (మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త, యువ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సోమవారం బ్రహ్మదేవం గ్రామపంచాయతీ టిడిపి కార్యవర్గం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది. సోమిరెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనను నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ పార్టీ తిరుపతి పార్లమెంటు గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిశారు. ఈ నేపథ్యంలో యువ నాయకుడు నిండు నూరేళ్లు జీవించాలని దీవించారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమే అని సోమిరెడ్డి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సర్వేపల్లి సమరంలో తెలుగు యువత బాగా పనిచేసింది.

### అభినందించిన సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



**ముత్తుకూరు, జూన్ 3( మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచే విధంగా తెలుగు యువత బాగా పనిచేస్తుందని ఆ పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరెద్దుల షణ్ముఖ శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో యువత సోమిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఆయనను సన్మానించారు. అదేవిధంగా కేక్ కట్ చేయించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ మంచి రోజులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు శ్రావణ్ , తదితరులు పాల్గొన్నారు

# సర్వేపల్లి సమరంలో..... గెలుపు ఎవరిదో...

**నేడు ప్రియదర్శిని కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ.**

**ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ధీమా.**

**మంత్రి కాకాణి హ్యాట్రిక్ సాధిస్తారంటున్న వైసీపీ నాయకులు.**

**గెలిచేది సోమిరెడ్డి అంటూ టిడిపి కార్యకర్తలు.**

**గెలుపు పై ఎవరిధీమా వారిదే.**





**ముత్తుకూరు జూన్ 3( మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నేడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా హోరా హోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో గెలుపుపై ఆయా పార్టీలు ధీమాగా ఉన్నాయి. ప్రధానంగా నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ విజయం సాధిస్తే పారిశ్రామిక ప్రాంతాన్ని పరిపాలించవచ్చు. ఈ నియోజకవర్గంలో నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోటీ చేయగా టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోటీ చేశారు. ఎంతో రసవత్తరంగా జరిగిన ఎన్నికలు నాయకుల భవిష్యత్తును తేలుస్తున్నాయి. ఈ నేపద్యంలో సర్వేపల్లి నియోజకవర్గం పరిపాలించే నాయకుడు ఎవరనేది కౌంటింగ్ లో తెలుస్తుంది. ప్రధాన పార్టీ అభ్యర్థులుగా వీరిద్దరూ పోటీ చేసి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ పోటీలో ఉన్నప్పటికీ ఆశించిన మేరకు ఓట్లు కూడా రావు. గెలుపు ఓటమిలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ మధ్యనే ఉంటాయి. ఇటీవల అనేక సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయగా ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చెప్పారు. అయితే వాస్తవానికి దగ్గరగా లేవని ఆయా పార్టీల కార్యకర్తలు అంటున్నారు. సర్వేపల్లి సింహాసనం ఎవరిని వరుస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

**మంత్రి కాకాణి హ్యాట్రిక్ సాధిస్తానంటున్న వైసీపీ శ్రేణులు.**

నియోజకవర్గంలో ముత్తుకూరు, తోటపల్లి గూడూరు, మనుబోలు, వెంకటాచలం, పొదలకూరు మండలాలు ఉన్నాయి. సుమారు రెండు లక్షల 47 వేల మేరకు ఓట్లు ఉన్న నియోజకవర్గంగా ఉంది. రాష్ట్ర మంత్రిగా ఉన్నటువంటి కాకాణి గోవర్ధన్ రెడ్డి మొదటిసారి ఇక్కడ పోటీ చేసి విజయం సాధించి ప్రతిపక్ష నాయకుడిగా పని చేశారు. రెండోసారి పోటీ చేసి గెలిచి వైసిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేయడం జరిగింది. మూడోసారి ముచ్చటగా సర్వేపల్లి లో పోటీ చేసి గెలిచేందుకు ఆయన తమదైన శైలిలో రాజకీయాలు చేశారు. తమ నాయకుడు హ్యాట్రిక్ సాధిస్తారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు సార్లు ఓడిపోయాడు. ఐదోసారి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చి అవకాశం కల్పించింది. ఈసారి కచ్చితంగా విజయం సోమిరెడ్డి అని తెలుగుదేశం పార్టీ నాయకులు గట్టిగా అంటున్నారు. ఈ నేపథ్యంలో సర్వేపల్లి ఎన్నికలు పలువురుని ఆకర్షించే ఉన్నాయి. ఎవరు గెలుస్తారు ఎవరు ఓడుతారు అర్థం కాక ఓటర్లు ఇచ్చే తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందో కౌంటింగ్ లో తేలుతుంది. 20 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యే హోదాలో తమ నాయకుడు అసెంబ్లీకి వెళ్తారని టిడిపి కార్యకర్తలు అంటున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రెండు పార్టీల మధ్య పందెలు కాస్తున్నాయి.

**144 సెక్షన్ అమలు.**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 144సెక్షన్ అమలు చేసింది. కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు చేపట్టింది. ఇప్పటికే అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీల మధ్య రాజకీయ గొడవ రాకుండా చూస్తున్నారు. హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ శాఖ సూచించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల పాటించాలని తెలియజేసింది. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేసింది.

## మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకు పొదలకూరులో 144 సెక్షన్.



**పొదలకూరు మేజర్ న్యూస్.** మంగళవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పొదలకూరులో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పొదలకూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 144 సెక్షన్ తో పాటు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో పొదలకూరులో ఎలాంటి దుకాణాలు తెరవకూడదని సూచించారు. అలాగే నలుగురు వ్యక్తులు రోడ్లపై నిలబడి మాట్లాడుకోవడం చేయరాదన్నారు. ఎలాంటి పని లేకుండా రోడ్లపై తిరగకూడదని పేర్కొన్నారు. అనుమానంగా సంచరించే కొత్త వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎవరూ.. ఎలాంటి మారణాయుధాలు ధరించి ఉండరాదని తెలిపారు. ఎవరూ పార్టీలను ఉద్దేశించి మాట్లాడడం.. ప్రజలను కోపోద్రిక్తులను చేయు విధంగా.. గెలుపోటముల గురించి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు అనుమతించబడవని తెలిపారు. వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్సై జంపానీ కుమార్



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు మండలంలో జూన్ 4 వ తేదీన ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తోటపల్లి గూడూరు పోలీస్ సబ్-ఇన్స్పెక్టర్ జంపానీ కుమార్ ఆధ్వర్యంలోక్విక్ యాక్షన్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 25 మంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ప్రధాన కూడళ్లలో తోటపల్లి గూడూరు, చింతోపు, కోడూరు ప్రాంతాలలో, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 144 సెక్షన్ అమల్లో ఉన్నందున జూన్ 6వ తేదీ వరకు ఎటువంటి ఊరేగింపులు, విజయోత్సవ సభలు, డిజేలు, బాణా సంచాలు పూర్తిగా నిషేధించినట్లు వారు తెలిపారు. నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సూచనలను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పొదలకూరు మండల నాయకులు రాజగోపాల్ రెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు..

**పొదలకూరు మేజర్ న్యూస్..** సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 40వ జన్మదిన వేడుకలను సర్వేపల్లి తెలుగు యువత పొదలకూరు మండల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.నెల్లూరులోని వేదాయపాళెం సమీపంలో సోమిరెడ్డి నివాసంలో సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి హ్యాపీ బర్డే రాజన్న అని మనస్ఫూర్తిగా రాజన్న చేత కెక్కు కేకు కట్ చేపించారు ,పొదలకూరు మండల నాయకుడు మళ్ళీ నేని.వెంకటేష్ ,సర్వేపల్లి తెలుగు యువత ఉప అధ్యక్షుడు అద్దాల మురళీ రెడ్డి పొదలకూరు నాయకులు , జివిఆర్ వెంకటేష్,ముప్పవరపు వెంకటరమణయ్య ,వినోదు ,గురుస్వామి, నవీన్,,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణ యత్నం

## అడ్డుకున్న గ్రామస్తులు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం బొమ్మ వరం గ్రామంలో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమణ చేసుకునే ప్రయత్నాన్ని చేయగా గ్రామస్తులు అడ్డుకోవడంతో వెనక్కు తగ్గారు. గ్రామంలోని జై గుట్ట ప్రాంతం వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో జెసిబి యంత్రంతో చదును చేసే ప్రయత్నం చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆ ప్రాంతానికి వెళ్ళగా గమనించిన ఆక్రమణదారులు వాహనాన్ని వదిలి పారిపోయారు.ఆ ప్రాంతంలో గ్రామానికి చెందిన 22 మంది ఎస్టీలకు గతంలో ఇళ్ల స్థలాలను మంజూరు చేసి ఉన్నారు. ఇంటి నిర్మాణాలు చేపటక దశాబ్దాల కాలం కావడంతో ప్రభుత్వ స్థలంలో ఏపుగా ముళ్ళ చెట్లు పొదలు పెరిగి ఉన్నాయి. ఈ స్థలాన్ని ఆక్రమించుకు నే ఉద్దేశంతో చేసిన ప్రయత్నాలను గ్రామస్తులు తిప్పి కొట్టారు. రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఆక్రమణ స్థలాన్ని పరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటామని వారు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

### కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం ఏ.ఎస్.పేటలో ప్రత్యేక ప్రార్థనలు

### - 32వ డివిజన్ టిడిపి యూత్ నాయకులు



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**సర్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 32 వ డివిజన్ టిడిపి యూత్ నాయకులు కార్యకర్తలు సోమవారం ఏ ఎస్ పేట ఖాజా నాయబ్ రసూల్ దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరగనున్న సందర్భంగా తమ అభిమాన నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందాలని ఏ ఎస్ పేట లోని ప్రముఖ ఖాజా నాయబ్ రసూల్ దర్గా నందు చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి భక్తులకు, పేద ప్రజలకు ప్రసాదం అందించడం జరిగిందన్నారు. పై కార్యక్రమంలో షాహిద్, సులేమాన్, సాజిద్, బాలకృష్ణ, మొఫీద్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు వసంతోత్సవం



**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలోని రంగనాయకులపేటలో వెలసిన ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ స్వామివారికి సహకలశ తిరుమంజ్యనము నిర్వహించి అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వామివారికి విశేష పుష్పాలంకరణ చేశారు సాయ రాత్రి 7 గంటలకు తీర్థప్రసాదం చేసిన అనంతరం ఎనిమిది గంట నుండి 8:30 వరకు శ్రీ స్వామివారికి ప్రాకారోత్సవ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉభయకర్తగా డాక్టర్ సి విజయ సారథి వ్యవహరించగా ఆలయ ఈవో అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ...నెల్లూరు నగర,రూరల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**- కనుపర్తిపాడు మార్గంలో ట్రాఫిక్ నిర్బంధం**

**- జాతీయ రహదారిపై వెళ్లే బస్సులు, లారీలకు ఆంక్షలు లేవు**

**- రూరల్ డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి వెల్లడి**



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో నెల్లూరు నగర, రూరల్ ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ మీదుగా కనుపర్తిపాడు వెళ్లే మార్గంలోని పూర్తిగా ట్రాఫిక్ ను నిర్బంధించినట్లు నెల్లూరు రూరల్ డిఎస్పీ పి వీరాంజనేయరెడ్డి తెలిపారు. పోలీస్ శాఖ విధించిన ట్రాఫిక్ నిబంధనలను మంగళవారం వాహనదారులు తప్పనిసరిగా పాటించాలన్నారు.గొలగమూడి దేవాలయంనకు వెళ్ళే భక్తులు జాతీయ రహదారి కాకుటూరు మీదుగా వెళ్లాలన్నారు.అదేవిధంగా గూడూరు నుండి నెల్లూరు నగరం లోనికి వచ్చే ప్రయాణికులు అయ్యప్పగుడి మీదుగా వెళ్లాలని, కావలి నుండి నెల్లూరు నగరంలోనికి వచ్చే ప్రయాణికులు మెడీకవర్ హాస్పిటల్ నుండి నెల్లూరు నగరంలోనికి వెళ్లవచ్చు అన్నారు.నేషనల్ హైవేపై దూరప్రాంతాలకు వెళ్ళే బస్సులు, లారీలకు ఎటువంటి ఆంక్షలు లేవన్నారు.అలాగే మినీబైపాస్ నుండి జాతీయ రహదారిపై వెళ్లేందుకు సుందరయ్య కాలనీ నుండి మెడీకవర్ హాస్పిటల్ వరకు అనుమతి లేదని డి.ఎస్.పి తెలిపారు. నెల్లూరు నగరం నుండి కొండాయపాలెం చర్చి మీదుగా నేషనల్ హైవేపైకి అనుమతి లేదన్నారు. కౌంటింగ్ నకు వచ్చే నాయకులు, ఏజెంట్స్ కార్లు, బస్సులు వంటి వాహనాలకు కనుపర్తిపాడు జడ్పీ హైస్కూల్ నందు, బైకులకు స్కూల్ కు పడమర వైపున ఉన్న ఖాళీ స్థలం నందు పార్కింగ్ చేసుకోవాలని కోరారు. 30 పోలీస్ యాక్ట్ , 144 సెక్షన్ అమలులో ఉన్నందున బాణా సంచా కాల్చడం, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు.ఈ మార్గాలు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో వాహనదారులు వెళ్లాలని సూచించారు. షరతులను ప్రజలు గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకే ట్రాఫిక్ను మళ్లింపు మళ్లించడం జరిగిందని డిఎస్పి వీరాంజనేయరెడ్డి వెల్లడించారు.

## కౌంటింగ్ కేంద్రానికి చేరిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులు







**నెల్లూరు (మేజర్ న్యూస్ )**జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించిన బాక్సులను నెల్లూరు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో భారీ బందోబస్తు నడుమ ఈ బాక్స్ లను ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూములకు చేర్చి భద్రపరిచారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి కలెక్టరేట్లో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కూడా డిఆర్ఓ లవన్న సమక్షంలో ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూమునకు చేర్చి భద్రపరిచారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ పోస్టల్ బ్యాలెట్ లో ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

## డీసీపల్లిలో పొగాకు ధరలు



**మర్రిపాడు (మేజర్ న్యూస్)** జిల్లాలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి సోమవారం రైతులు 779 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 692 బేళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాల వల్ల 17 బేళ్లు వినతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నోసెల్- 30, నోబిడ్ - 35, సిఆర్ -4, బీఆర్ -1 పరిగణించబడ్డాయి. వేలంలో 20 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 2,39,54,506 కోట్ల రూపాయలు వెచ్చించి 87,020 వేల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర 330 రూపాయలు పలుకుగా కనిష్టదర 205 రూపాయలు పలికి సరాసరి మొత్తం మీద 275.28 రూపాయలుగా నమోదయింది. అయితే గరిష్ట ధరలు రోజురోజుకీ పెరుగుతుండడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది గరిష్ట ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పిట్టి సత్యనారాయణను పరామర్శించిన డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ తెలుగుదేశంపార్టీ మాజీ కార్పొరేటర్ పిట్టి సత్యనారాయణరావు తల్లి పిట్టి చిన్నమ్మ ఆదివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ లు 44వ డివిజన్లోని పిట్టి సత్యనారాయణరావు నివాసానికి చేరుకున్నారు. చిన్నమ్మ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పిట్టి సత్యనారాయణరావును, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని డాక్టర్ పొంగూరు నారాయణ భరోసా ఇచ్చారు.